# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

**Report on**

**One Day Guest Lecture on Develop the Habits of Success**

**Organized by Dept. of EEE -MITS**

**26 August 2016**






***Submitted by:*** Mr. **G. Ravi Prakash, Asst. Professor, Dept. of Electrical & Electronics Engineering .**

A Guest Lecture on 'Develop the Habits of Success' was conducted by Department of Electrical & Electronics Engineering in association with III Cell for First B. Tech EEE students on 26th August 2016. The resource person of this program was Dr. Sremmant Basu. He is a Post Graduate in Personnel Management & Industrial Relations from Xavier Institute of Social Services. He obtained Ph. D from Indian Institute of Technology, Kharagpur for his pioneering work on "Mentoring & Organizational Outcomes." He has 34 years of industrial experience and he is a Former General Manger in Everest Industries Ltd., Kolkata. He is currently associated with a Consulting organization, Centre for Mentoring & Development as CEO.

The main objective of this guest lecture is to enable the students to understand about their career by developing necessary habits which lead them to success.

**During the session the guest focussed on the points mentioned below:**

- Habit is the intersection of knowledge, skill and desire. Knowledge can be acquired through reading. So reading is an important point. The reading could be a newspaper, book, research articles, magazines etc.
- Next important habit is to have good communication skills which include verbal communication, listening skills and writing skills.
- Your success is ultimately determined by the decisions you make daily. Develop successful habits with the specific techniques (like set clear, specific goals that are important to you,choose discipline over your mood, create a pattern of consistency, track your progress and be resourceful to support your goals) and achieve the goals you set.

The program was quite interactive and the resource person managed to keep the students engaged in the program with his cognitive talk.

**Paper Clips:**



ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి

**కురబలకోట, న్యూస్‌టుడే:** విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలు సాధించడం కష్టమేమీ కాదని కలకత్తాకు చెందిన ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విశ్రాంత జనరల్ మేనేజర్ శ్రీమంత్‌బసు అభిప్రాయపడ్డారు. స్థానిక మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం అతిథోపన్యాసం జరిగింది. 'డెవలప్‌మెంట్ ద హాబిట్స్ ఆఫ్ సక్సెస్' అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. యువతరం సోమరితనాన్ని వీడాలని సూచించారు. వాయిదా విధానానికి దూరంగా ఉండాలని, అప్పుడే విజయాలు దగ్గరవుతారని అభిప్రాయపడ్డారు. అనవసర వ్యసనాలకు బానిస కాకుండా మంచిని గ్రహించి చెడును విస్మరించాలని సూచించారు. ఫలితాలపై పరిసరాల ప్రభావం ఉంటుందని, పరిసరాలు, చుట్టూ ఉన్న వ్యక్తుల పరిచయాలు మనల్ని ప్రభావితం చేస్తాయన్నారు. అయితే అందులోనుంచి మంచిని మాత్రమే గ్రహించిన వ్యక్తులు జీవితంలో రాణించగలరని స్పష్టంచేశారు. 'స్టీఫెన్ ఆర్.కొవి' రచించిన '7 హ్యాబిట్స్ ఆఫ్ హైలీ ఎఫెక్టివ్ పీపుల్' అనే పుస్తకాన్ని ఇంజినీరింగ్ యువత చదవాలన్నారు. అందులోని విషయాలు జీవితాన్ని ప్రభావితం చేయగలవన్నారు. మార్గదర్శకంగా ఉన్న పుస్తకాలను చదవడం వల్ల యువతరం సన్మార్గంలో నడిచేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్, ఐఐఐసీ డీన్ డాక్టర్ రాంప్రసాదరావు, సమన్వయకర్త రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అతిథోపన్యాసంలో విద్యార్థులకు సూచనలిస్తున్న శ్రీమంత్‌బసు



విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకెళ్లాలి

**కురబలకోట:** విద్యార్థులు ఓ లక్ష్యాన్ని ఏర్పరుచుకుని ముందుకు సాగితే విజయాలు సొంతం చేసుకోవచ్చని ఎవరెస్ట్ ఇండస్ట్రీ లిమిటెడ్ మాజీ జీఎం రిసోర్సుపర్సన్ శ్రీమంత్‌బసు పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ట్రిపుల్‌ఈ ఇంజనీరింగ్ విద్యార్థులకు డెవలప్ ది హ్యాబెట్ ఆఫ్ సక్సెస్ అనే అంశంపై వర్క్‌షాపును నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విజయాల వైపు వెళ్లడానికి సరైన మార్గాలను ఎంచుకోవాలన్నారు. జీవితంలో కష్టపడకుండా ఏదీ దక్కదన్నారు. అలవాట్లలో మంచి, చెడు ఉంటాయని వీటిలో మంచి అలవాట్ల వైపు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, కోఆర్డినేటర్ రవిప్రకాష్, డీన్ రాంప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శ్రీమంత్‌బసు

ఆంధ్రజ్యోతి Sat, 27 August 2016
epaper.andhrajyothy.com/c/12765116

# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
## (UGC - AUTONOMOUS)

## సక్సెస్ పై విద్యార్థులకు గెస్ట్ లెక్చర్‌ను నిర్వహించిన మిట్స్

కురబలకోట న్యూస్: మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలనందు మొదటి సంవత్సరం ఇ.ఇ.ఇ విభాగపు విద్యార్థులకు డెవెలప్‌మెంట్స్ ఆఫ్ సక్సెస్ అను అంశంపై గెస్ట్ లెక్చర్ ను నిర్వహించినారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీమంతబసు విశ్రాంతి జనరల్ మేనేజర్, ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. కలకత్తా మాట్లాడుతూ విద్యార్థులు వారి అలవాట్లను విజయాలవైపు వెళ్లడానికి సరైన మార్గాలను ఎన్నుకోవాలని తెలిపారు. విద్యార్థులకు కష్టపడనిదే ఏదీకూడా అంత తొందరగా విజయం లభించదని, అలవాట్లు అనేవి వారి తెలివితేటలపై ముఖ్యంగా ఆధారపడి వుంటాయని, అలవాట్లలలో కూడా మంచి మరియు చెడు అలవాట్లు వుంటాయని ఆయన అన్నారు. విద్యార్థులకు మొదటగా వారి గమ్యంను నిర్దేశించుకొని తరువాత దానికి తగినట్లుగా వారి అలవాట్లను అలవరచుకోవాలన్నారు. ఇందులో భాగంగా 7 హ్యాబిట్స్ ఆఫ్ హైలీ ఎఫెక్టివ్ పీపుల్ అను పుస్తకం స్టీఫెన్ ఆర్.కోవీ రచించిన పుస్తకాన్ని చదివి దాని విషయాలనుఅవగతం చేసుకొని తమ విజయాల ప్రణాళికకు బాటలు వేసుకోవలసిందిగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, డీన్ డాక్టర్ సి.హెచ్.రాంప్రసాద్ రావు, కోఆర్డినేటర్ రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



Sat, 27 August 2016
epaper.suryaa.com/c/12765238

శనివారం 27 ఆగస్టు 2016 చిత్తూరు



మిట్స్ కళాశాలలో డెవెలప్ ద హ్యాబిట్స్ ఆఫ్ సక్సెస్‌పై గెస్ట్‌లెక్చర్ ఇస్తున్న కలకత్తా ఎవరెస్ట్‌ఇండస్ట్రీస్ జీఎం శ్రీమంత్‌బసు

## 'విజయంవైపు విద్యార్థులు పయనించాలి'

మదనపల్లె, ఆగస్టు 26: విద్యార్థులు వారి అలవాట్లను విజయాల వైపుపయనించడానికే సరైన మార్గాలుగా ఎంచుకోవాలని కలకత్తా ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ జనరల్‌మేనేజరు శ్రీమంత్‌బసు వెల్లడించారు. శుక్రవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఇఇఇ మొదటి సంవత్సరం విద్యార్థులకు 'డెవలప్ ద హ్యాబిట్స్ ఆఫ్ సక్సెస్' అనే అంశంపై గెస్ట్‌లెక్చర్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమంత్‌బసు మాట్లాడుతూ విద్యార్థులు మొదటుగా వారి గమ్యాలను నిర్దేశించుకుని దానికి తగినట్లుగా అలవాట్లు చేసుకోవాలని అన్నారు. ఇందులో భాగంగా స్టీఫెన్ ఆర్ కోవీ రచించిన '7 హ్యాబిట్స్ ఆఫ్ హైలీ ఎఫెక్టివ్ పీపుల్' అనే పుస్తకాన్ని చదివి దాని విషయాలను అవగతం చేసుకుని విజయాల ప్రణాళికలకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్, డీన్ డాక్టర్ రాంప్రసాద్‌రావు, కో-ఆర్డినేటర్ రవిప్రకాష్ తదితరులు ఉన్నారు.